నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES


- 6న సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభానికి నిర్ణయం
- ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక పాఠశాల ఎంపిక
- వరంగల్ జిల్లాలో మూడు, హనుమకొండలో రెండు స్కూళ్లలో లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు
- రెండు జిల్లాల్లో 1503 ప్రభుత్వ పాఠశాలల్లో అమల్లోకి రానున్న పథకం
- 1,57,881 మంది విద్యార్థులకు వర్తింపజేసేందుకు సమాయత్తం

సర్కారు బడుల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం(సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం) అమలుకు విద్యాశాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇందుకోసం ఆయా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులను సమాయత్తం చేస్తున్నారు. ఈ నెల 6న ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలోని ఒక్కో స్కూల్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం వరంగల్ జిల్లాలో మూడు, హనుమకొండ జిల్లాలో రెండు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. రెండు జిల్లాల్లోని 1,503 ప్రభుత్వ పాఠశాలల్లో 1,57,881 మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందనుంది.

- వరంగల్, అక్టోబర్ 3(నమస్తేతెలంగాణ)/ హనుమకొండ చౌరస్తా

# బడి పిల్లలకు అల్పాహారం

2లో





మట్టెవాడలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు



హనుమకొండలోని మాడల్ పోలీస్‌స్టేషన్

# ఇస్మార్ట్ పోలీసింగ్

- మధ్య పేజీలో

**కార్పొరేట్ హంగులతో హనుమకొండ మాడల్ పోలీస్‌స్టేషన్**

- వేగంగా ప్రజలకు చేరువై.. సత్వర న్యాయమే లక్ష్యం
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- 5ఎస్ సిస్టం, ఈ-ఫైల్స్ విధానం అమలు
- ఫిర్యాదుదారులకు సకల సౌకర్యాలు
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో మెరుగైన సేవలు




కార్పొరేట్ హంగులతో ఆకట్టుకునే భవనం.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం.. ఎక్కడ ఏం జరిగినా చిటికెలో తెలిసేలా కమాండ్ కంట్రోలింగ్ వ్యవస్థ.. అనుక్షణం సీసీ కెమెరాలతో పర్యవేక్షణ.. '5ఎస్' సిస్టం, ఈ-ఫైల్స్ విధానంతో ఎప్పటికప్పుడు పనితీరులో మెరుగు.. ప్రజలు, ఫిర్యాదుదారుల్లో భయం పోయి స్వేచ్ఛా అనుభూతి కలిగేలా ఆహ్లాద వాతావరణం.. ఇలా ఫ్రెండ్లీగా ముందుకు సాగుతున్న స్మార్ట్ పోలీసింగ్‌కు హనుమకొండ పోలీస్‌స్టేషన్ 'మాడల్'గా నిలుస్తోంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు ఆదర్శ ఠాణాల్లో ఒకటైన ఈ స్టేషన్‌ను రూ.30లక్షలతో ఆధునీకరించగా స్మార్ట్ లుక్‌తో ఆకట్టుకోవడమే గాక అంతే స్మార్ట్‌గా ప్రజలకు చేరువై సత్వర న్యాయం, శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తోంది.

సుబేదారి, అక్టోబర్ 3



హనుమకొండ రాయపురలో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, మేయర్ సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్

# మత సామరస్యానికి తెలంగాణ ప్రతీక

- మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- రాజకీయ, ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు
- మత విద్వేషాలు సృష్టిస్తూ ఒట్లడిగేవారిని నిలదీయండి
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- బొక్కలగడ్డలో కుట్టుమిషన్ ట్రెయినింగ్ సెంటర్ ప్రారంభం
- ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

మధ్య పేజీలో

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- బీఆర్ఎస్‌లో సుమారు 500 మంది చేరిక.. ఆహ్వానించిన ఎమ్మెల్యే

12



బీఆర్ఎస్‌లో చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం
- వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి

12



సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

# హామీలన్నీ నెరవేర్చాం

- చెప్పనివి కూడా చేసి చూపినం
- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

12